ఆంధ్రప్రభ

# 'కృత్రిమ మేధ'తో భవిష్యత్‌లో గణనీయమైన మార్పులు



**లెండి కాన్ఫరెన్స్‌లో ఏఎన్‌టీయూ, గురజాడ ఉపలకులపతి సుబ్బారావు**

డెంకాడ, అక్టోబర్ 31 (ఆంధ్రప్రభ) : లెండి కళాశాలలో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటింగ్ టెక్నాలజీలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ ఓ టి), డేటా అనలిటిక్స్ (ఏఐ సి టి ఏ 2025) పై మూడు రోజుల అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు శుక్రవారం ముఖ్య అతిథి గా పాల్గొన్న జేఎన్‌టియు జీ వి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు సాదరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభలో మాట్లాడుతూ వివిధ పారిశ్రామిక విప్లవాలను గురించి వివరిస్తూ నేటి సమాజంలో టెక్నాలజీ పాత్ర గణనీయమైన మార్పులను తీసుకొచ్చినదని అన్నారు. అదే విధంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విజ్ఞానకేంద్రాలుగా మారి తరగతి గదులన్నీ గ్లోబల్ వేదికలౌతాయని అన్నారు. అందుకు ధీటుగా విద్యా వ్యవస్థను తయారు చేయడానికి ఇటువంటి కాన్ఫరెన్స్‌లు ఉపయోగ పడతాయని చెప్పారు. ప్రిన్సిపల్ డా. వి.వి. రామా రెడ్డి జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను స్వాగతిస్తూ, తమ కళాశాల పరిశోధన, కలబోత అభ్యాసంలో నిబద్ధతతో వున్నదని వెల్లడించారు. ఆయన ప్రసంగంలో, లెండి రాబోయే సాంకేతిక సవాళ్లకు అవసరమైన నైపుణ్యాలు, దృక్పథాన్ని విద్యార్థులకు అందించడంపై సిద్ధంగా ఉంచేందుకు వివిధ కార్యక్రామాలను నిర్వహిస్తుంటామని చెప్పారు. ఈ అంతర్జాతీయ వేదికలు విద్యారంగ పురోగతికి, కొత్త ఆలోచనలు, విస్తృతదృశ్యాలను కలిపి, ఏఐ, ఐ ఓ టి, డేటా అనలిటిక్స్ రంగాల్లో వొచ్చే మార్పులను స్వాగతిస్తున్నాయి. ఈ కార్యక్రమం అక్టోబర్ 30 నుండి నవంబర్ 1 వరకు నిర్వహించబడుతున్న ఏ ఐ సి టి ఏ 2025లో కీలక ప్రసంగాలు, టెక్నికల్ సెషన్లు, వర్క్‌షాప్‌లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ వి.వి. రామా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వి. అంజిరెడ్డి, డా. హరిబాబు తమ్మినేని, డీన్-ప్లేస్‌మెంట్స్ జి. ప్రకాశ్ బాబు, డీన్-ఐయుఏసి డా. బి.వి.ఎస్. ఆచార్యులు, డీన్-పి ఐ సి కె. వై. వసంత్, వివిధ విభాగాధిపతులు డా. కె. సుబ్బరామయ్య, డా. సతీష్ పుజారి, డా. రామారావు, డా. రాజేంద్ర, డా. డి. నరేష్, డా. వి. ప్రసాద్, పి.జె. వర్మ, డా. పి.డి. శైలజ పాల్గొన్నారు. నూతన ఆవిష్కరణలకు, పరిశోధన అభివృద్ధికి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

01/11/2025 | Vijayanagaram | Page : 4
Source : https://epaper.prabhanews.com

# ఏఐతో భవిష్యత్తులో గణనీయమైన మార్పులు



జేఎన్‌టీయూ ఉపకులపతి సుబ్బారావును సత్కరిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

డెంకాడ, న్యూస్‌టుడే: కృతిమ మేధతో భవిష్యత్తులో గణనీయమైన మార్పులు రానున్నాయని విజయనగరం జేఎన్‌టీయూ గురజాడ ఉపకులపతి వి. వి. సుబ్బారావు అన్నారు. జొన్నాడలోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), కంప్యూటింగ్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డేటా అనలిటిక్స్‌పై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో మాట్లాడారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, విజ్ఞాన కేంద్రాలుగా మారి తరగతి గదులన్నీ గ్లోబల్ వేదికలవుతాయని పేర్కొన్నారు. సావనీర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయనను సత్కరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి. వి. రామా రెడ్డి, సంస్థ కార్యదర్శి కె. శివరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ టి. హరిబాబు, అంజిరెడ్డి, ప్లేస్‌మెంట్ డీన్ ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

# సాంకేతికతతో విప్లవాత్మక మార్పులు

డెంకాడ: నేటి సమాజంలో ప్రతి రంగంలోనూ వచ్చిన నూతన సాంకేతికత..విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని విజయనగరం జేఎన్‌టీయూ జీవీ వైస్ చాన్సలర్ వీవీ సుబ్బారావు తెలిపారు. మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటింగ్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింకింగ్, డేటా అనలిటిక్స్‌పై జరుగుతున్న అవగాహన సదస్సుకు శుక్రవారం వీసీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో చక్రం కనుక్కొన్న తర్వాత పారిశ్రామిక విప్లవం వచ్చి, పరిశ్రమలు శరవేగంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. మారుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగానే కళాశాలల నిర్వహణ,




**సావనీర్ విడుదల చేస్తున్న జేఎన్‌టీయూ జీవీ వీసీ సుబ్బారావు, తదితరులు**

విద్యావ్యవస్థ రూపుదిద్దుకోవడానికి ఇటువంటి సదస్సులు తోడ్పడతాయన్నారు. అనంతరం సావనీర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

01/11/2025 | Mana Vizianagaram | Page : 11
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# ఎఐతో గణనీయమైన మార్పులు

ప్రజాశక్తి-డెంకాడ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)తో భవిష్యత్తులో గణనీయమైన మార్పులు వస్తాయని జెఎన్‌టియు జివి వైస్ చాన్సలర్ వి.వి.సుబ్బారావు తెలిపారు. లెండి ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో టెక్నాలజీ పాత్ర శ్లాఘనీయమని, అనేక మార్పులకు శ్రీకారం చుడుతుందని చెప్పారు. ప్రిన్సిపల్ వివి రామారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ తమ్మినేని హరిబాబు, వి.అంజిరెడ్డి, డీన్లు జి.ప్రకాశ్‌బాబు, ఆచార్యులు, కెవై వసంత్, విభాగాధిపతులు సుబ్బరామయ్య, సతీష్, రామారావు, రాజేంద్ర, నరేష్, ప్రసాద్, వర్మ, శైలజ పాల్గొన్నారు.

Date: 2025-11-01, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

విశాలాంధ్ర

# కృత్రిమ మేధతో భవిష్యత్‌లో గణనీయమైన మార్పులను సంతరించుకోనున్న తరగతి గది

## -లెండి కాన్ఫరెన్స్ లో జె ఎన్ టి యు గురజాడ ఉపకులపతి వి. వి. సుబ్బారావు




విశాలాంధ్ర -డెంకాడ:లెండి కళాశాలలో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటింగ్ టెక్నాలజీలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎల్ ఓ టి), డేటా అనలిటిక్స్ పై మూడు రోజుల అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిధి గా పాల్గొన్న జేఎన్‌టియు జీవి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వి. సుబ్బా రావు సాదరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభలో మాట్లాడుతూ వివిధ పారిశ్రామిక విప్లవాలను గురించి వివరిస్తూ నేటి సమాజంలో టెక్నాలజీ పాత్ర గణనీయమైన మార్పులను తీసుకొచ్చినదని అన్నారు. అదే విధంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విజ్ఞానకేంద్రాలుగా మారి తరగతి గదులన్నీ గ్లోబల్ వేదికలౌతాయని అన్నారు. అందుకు ధీటుగా విద్యా వ్యవస్థను తయారు చేయడానికి ఇటువంటి కాన్ఫరెన్స్ లు ఉపయోగ పడతాయని చెప్పారు. ప్రిన్సిపల్ డా. వి.వి. రామా రెడ్డి జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను స్వాగతిస్తూ, తమ కళాశాల పరిశోధన, కలబోత అభ్యాసంలో నిబద్ధతతో వున్నదని వెల్లడించారు. ఆయన ప్రసంగంలో, లెండి రాబోయే సాంకేతిక సవాళ్లకు అవసరమైన నైపుణ్యాలు, దృక్పథాన్ని విద్యార్థులకు అందించడంపై సిద్ధంగా ఉంచేందుకు వివిధ కార్యక్రామాలను నిర్వహిస్తుంటామని చెప్పారు. ఈ అంతర్జాతీయ వేదికలు విద్యారంగ పురోగతికి, కొత్త ఆలోచనలు, విస్తృత దృశ్యాలను కలిపి, ఏ ఐ డేటా అనలిటిక్స్ రంగాల్లో వొచ్చే మార్పులను స్వాగతిస్తున్నాయి. ఈ కార్యక్రమం అక్టోబర్ 30 నుండి నవంబర్ 1 వరకు నిర్వహించబడుతున్న లో కీలక ప్రసంగాలు, టెక్నికల్ సెషన్లు, వర్క్‌షాప్‌లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. కార్యక్రమానికి ప్రిన్సిపల్ వి.వి. రామా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వి. అంజిరెడ్డి మరియు డా. హరిబాబు తమిళనేని, 'డీన్-ప్లేస్‌మెంట్స్' జి. ప్రకాశ్ బాబు, 'డీన్-డా. బి.వి.ఎస్. ఆచార్యులు, 'డీన్-కే వై . వసంత్, మరియు వివిధ విభాగాధిపతులు ు డా. కె. సుబ్బరామయ్య, డా. సతీష్ పుజారి, డా. రామారావు, డా. రాజేంద్ర, డా. డి. నరేష్, డా. వి. ప్రసాద్, శ్రీ పి.జె. వర్మ, డా. పి.డి. శైలజా పాల్గొన్నారు. వారి సమక్షం కార్యక్రమానికి ప్రత్యేక ఆదరణను కలిగించింది. వారు పాల్గొన్న ప్రతిభను అభినందించారు, నూతన ఆవిష్కరణలకు, పరిశోధన అభివృద్ధికి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

Date: 01/11/2025, Edition: 100(Vizianagaram), Page: 2
Source : https://epaper.visalaandhra.com/